శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులు

**నెల్లూరు ఆగస్టు 25ప్రభాతవార్త-విద్య** జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయు పురస్కారాలకు అర్హులయిన ఉపాధ్యాయులు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాదికారి పి.రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు పురస్కారాలను అందజేస్తున్నామన్నారు. అందుకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వివిద రంగాలలో సేవలందిచిన ఉపాధ్యాయులు ఈనెల 26నుండి 30వ తేది సాయంత్రం 5గంటలలోపు సంబందిత దృవీకరణ పత్రాలలో ధరఖాస్తులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమర్పించాలని సూచించారు. అలాగే సెకెండరీ గ్రేడ్ టీచర్లు వారివారి మండల విద్యాశాఖాధికారి ద్వారా సమర్పించాలని, స్కూల్అసిస్టెంట్లు ఉప విద్యాశాఖాదికారి ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అందజెయ్యాలని కోరారు.గతంలో మాదిరిగానే ఆఫ్‌లైన్ పద్ధతిలో ధరఖాస్తులను సమర్పించాలని కోరిన ఆయన ఆయా మండల విద్యాశాఖాదికారిని సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెబ్‌సైట్‌నందుగాని మండల విద్యాశాఖాదికారిని గాని సంప్రదించాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

## జిల్లావ్యాప్తంగా 4452 గృహనిర్మాణాలకు శంకుస్థాపన

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకంలో భాగంగా జిల్లాకు మంజూరైన ఇళ్ళ నిర్మాణం వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన మెగా గ్రౌండింగ్‌మేళాలో ఒక్కరోజే 4452 గృహాల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. పీఎంఏవై పథకం కింద జిల్లాకు 10593 గృహాలు మంజూరుకాగా అందులో 6141 గృహాల నిర్మాణం మొదలుకాని విషయం తెలుసుకున్న కలెక్టర్ గృహ నిర్మాణసంస్థ అధికారులతో ఇటీవలే సమీక్షా సమావేశం నిర్మించి మొదలుకాని ఇళ్ళ నిర్మాణం మొదలుపెట్టించాలని ఆదేశించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మెగా గ్రౌండింగ్‌మేళా నిర్వహించిన అధికారులు ఒక్కరోజే 4452 గృహ నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపన ప్రక్రియ పూర్తిచేశారు. నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు..మండల ప్రత్యేకాధికారు లు..గృహ నిర్మాణసంస్థ అధికారులు...ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులు..విద్యుత్‌శాఖ అధికారులు..తహసీల్దార్లు..ఎంపీడీఓలు సమన్వయంతో పనిచేసి రికార్డుస్థాయిలో ఒక్కరోజే 4452 గృహాలకు శంకుస్థాపన చేయించడాన్ని కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకుసాగాలని గృహనిర్మాణానికి సంబందించి నెల్లూరుజిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**నెల్లూరురూరల్, ఆగష్టు25 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రూరల్‌లో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం 31వడివిజన్ స్థానిక అక్కచెరుప్పాడు గ్రామంలో నిర వ్హించారు. స్థానిక ప్రజ లు వివిద సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకొచా ్చరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూరల్ పరిధిలో స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయమని వివరించారు. 24గంటలపాటూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామి ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో జోడించి రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సమస్య యంతో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూ చించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రూరల్ ప్రగతికి బాటలు వేస్తున్నామన్నారు. డివిజన్‌లో సంక్షే మం అమలును సమీక్షించారు. స్థానిక కార్పోరేటర్ బత్తల మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకా ర్యక్రమంలో డివిజన్ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బత్తల కృష్ణ, వైకాపా నాయకులు కూకటి హరిబాబు, యా నాదయ్య, జనార్ధనరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిటీ ఎమ్మెల్యేచే నెల్లూరు బ్యారేజ్ పనుల పరిశీలన

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త** నెల్లూరుసిటీ ఎమ్మెల్యే. మాజీమంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ గురువారం నెల్లూరు బ్యారేజ్ నిర్మాణపనులను పరిశీలించారు. బ్యారేజ్ నిర్మాణపనులు జరుగుతున్న తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తిచేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బ్యారేజ్ ప్రారంభించడం జరుగుతుందన్న ఆయన ఈ నేపథ్యంలో బ్యారేజ్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర కమీషనర్ దామలచెరువు హరిత కార్పోరేటర్లు దేవరకొండ సుజాత, షేక్ అస్మా తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో సిబ్బంది పని చేయాలి

**సైదాపురం, ఆగస్టు 25, ప్రభాత వార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వర్తి స్తున్న సిబ్బంది క్రమశిక్షణతో పని చేయాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక సమాఖ్య కార్యాలయంలో ఏపీవో మురళీ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈ జీఎస్ సిబ్బంది ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్‌కు గురువారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో జాబ్ కార్డులు కలిగిన కూలీలు ప్రతి ఒక్కరికి పని కల్పించాలని తెలిపారు. ప్రోగ్రస్‌లో వెనుకబడకుండా, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా క్రమశిక్షణతో పని చేయాలని ఆయన సూచించారు. ఏఈపీఆర్ దయాళ్, ఏపీఎం రాధమ్మ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7న జెడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త** జిల్లాపరిషత్‌కు చెందిన ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు సెప్టెంబర్ 7న జిల్లాపరిషత్ కార్యాలయంలో జరుగనున్నాయి. ఇందులో భాగంగా గ్రామీణాభివృద్ధి విషయాల..వ్యవసాయ విషయాల.. విద్య-వైద్య విషయాల...స్త్రీ సంక్షేమ-రక్షణ విషయాల...సాంఘిక సంక్షేమ విషయాల...ప్రణాళిక మరియు ఆర్థిక విషయాల..పనుల విషయాల స్థాయీ సంఘాల సమావేశాలు జరుగునున్నాయి. సమావేశాలకు ఆయా స్థాయీ సంఘాల సభ్యులు..ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని జిల్లాపరిషత్ సీఈఓ వాణి ఒక ప్రకటనలో కోరారు.

# నేతన్ననేస్తం పథకం ద్వారా చేనేత కుటుంబాలకు ఆర్థికతోడ్పాటు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త** చేనేత వృత్తిని గిట్టుబాటు చేస్తూ...నేతన్నలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా వైఎస్ఆర్ నేతన్ననేస్తం పథకం ద్వారా చేనేత కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు కల్గిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ నేతన్ననేస్తం పథకం ద్వారా వరుసగా నాలుగో ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 80,546 మంది నేతన్నలకు ఒక్కొక్కరికి రూ. 24 వేల రూపాయల వంతున రూ. 193.91 కోట్ల రూపాయల ఆర్థికసాయాన్ని గురువారం ఆయన కృష్ణా జిల్లా పెడన నుండి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలలో జమ చేశారు.

**జిల్లాలో 3826 మందికి లబ్ది :** కలెక్టర్ కాగా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు వైఎస్ఆర్ నేతన్ననేస్తం పథకం కింద జిల్లాలోని 3826 మంది లబ్దిదారులకు రూ. 9.18 కోట్ల రూపాయలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను క్యాలండర్ రూపంలో తూచా తప్పకుండా అమలుచే స్తోందన్నారు. అందులో భాగాంగా నేడు వైఎస్ఆర్ నేతన్ననేస్తం కింద రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన చేనేత కార్మికులకు నాల్గవ విడత ఆర్థికసాయాన్ని అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారన్నారు. జిల్లాలో ఈ పథకం కింద 3826 మంది చేనేత కార్మికులు లబ్ది పొందడం జరుగుతోందన్న కలెక్టర్ ఒక్కొక్కరికి రూ. 24 వేల రూపాయల చొప్పున మొత్తం రూ. 9.18 కోట్లు నేరుగా వారి వ్యక్తిగత ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పెట్టుబడి సాయం కింద..వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొనేందుకు..జీవన పరిస్థితులను మెరుగు పరుచుకొనేందుకు ఈ ఆర్థికసాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 30 స్టాల్స్‌తో వస్త్రప్రదర్శన నెల్లూరులో నిర్వహించామన్న చక్రధర్‌బాబు ఈ ప్రదర్శనకు మంచిస్పందన వచ్చిందని..రూ. 23 లక్షల మేర వ్యాపారం జరిగిందన్నారు. ప్రతి ఒక్క రూ చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికులకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో డిఆర్వో సీ.వెంకటనారాయణమ్మ, చేనేత-జౌళిశాఖాధికారి ఆనంద్ కుమార్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్‌డైరక్టర్ కేవీసాంబశి వారెడ్డితోపాటు పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందిస్తున్న ఆర్టీసి

**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త** ఆర్టీసి సంస్థ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తోందని ఎపిఎస్ఆర్‌టిసి జోన్ 3 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె.ఆదం సాహెబ్ తెలిపారు. గురువారం ఆయన కావలి ఆర్టీసి డిపోలో తనిఖీలు చేశారు. ఆర్టీసి గ్యారేజి ఆవరణలో మొక్కలు నాటారు. ఆధునిక సదుపాయాలతో రూపొందించిన సిబ్బంది విశ్రాంతి భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం 2020 సంవత్సరం నుండి ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిందన్నారు. అందుచేత ప్రభుత్వ ఖజానా నుండి నేరుగా ఆర్టీసి సిబ్బంది జీతాలు అందుకుంటున్నారన్నారు. ప్రయాణికులకే కాకుండా పన్నులు కట్టే ప్రజలందరికి ఆర్టీసి సిబ్బంది బాధ్యులుగా వ్యవహరించాలన్నారు. కావలి డిపో కార్మికులు అంకితభావంతో వుండాలన్నారు. సమిష్టి కృషితో కష్టకాలంలో డిపో నష్టాలను తగ్గిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రంగా మంచి కండీషన్‌లో ఆర్టీసి బస్సులను వుంచుతూ సమయపాలన పాటిస్తూ మర్యాదతో కూడిన ప్రవర్తనతో ప్రయాణికులను గమ్యానికి చేర్చాలని ఆయన ఆదేశించారు. కావలి ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు అన్ని వసతులు కల్పిస్తామన్నారు. మహిళలకు ప్రత్యేకంగా నిర్మించిన వాష్‌రూమ్‌లు నేటి నుండి ఉపయోగంలోకి తెస్తున్నామన్నారు.మరోటాయిలెట్ బ్లాక్ నిర్మించాలని ప్రతిపాదనలు పంపా మ న్నారు. బస్టాండ్ ఆవరణలో ఆహ్లాదకర వాతావర ణాన్ని కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి జి.వి.శేషయ్య మాట్లాడుతూ కావలి డిపో ఉద్యోగులపై ఈడికి నమ్మకం వుందన్నారు. అందువల్లనే తన పరిధిలోని అన్ని డిపోల కంటే ఆఖరిగా కావలి డిపోని తనిఖీ చేయడం జరిగిందన్నారు. గ్యారేజి కార్మికుల కోర్కె మేరకు ఇన్‌స్పెక్షన్ కిట్ ఆధునీకరణ, సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేస్తామన్నారు. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ కావలి పట్టణ ప్రజల, ప్రజాప్రతినిధుల సహకారం, డిపో సిబ్బంది చొరవతో తాను బాధ్యతలు చేపట్టిన రెండు నెలల వ్యవధిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన సిబ్బందిని పేరుపేరున జోన్ 3 ఇడి ఆదం సాహెబ్ అభినందిస్తూ ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ఇడిని ఎంప్లాయిస్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ చిరంజీవిరావు, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీనివాసులరెడ్డి, సివిల్ అసిస్టెంట్ ఇంజనీర్ వై.సుభూషణం, కావలి డిపో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, మెకానికల్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్.కె.ఖాదర్‌మొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం.రామకృష్ణ, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, కార్మిక నాయకులు డి.శ్రీనివాసులు, టి.రఘు నాథ్‌రెడ్డి, పి.వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్ చేతుల మీదుగా వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ

**రాపూరు ఆగష్టు 25 ప్రభాతవార్త** వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాపూరులోని మద్దెలమడుగు సెంటర్‌లో ఉన్న పైలాన్‌పై దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. గురువారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయనున్న స్థలాన్ని అధికారులు,ఎంపిపి చెన్ను బాలకృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మెట్ట ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందించేందుకు 2008 వ సంవత్సరంలో 298 కోట్లు వ్యయంతో ఎస్ఎస్ కెనాల్ పనులకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అటవీ అనుమతులు లేవన్న కారణంతో ప్రభుత్వం ఈ పనులు రద్దు చేసిందని అన్నారు. అయితే ఈ ప్రాంత రైతుల అభ్యర్థన మేరకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎస్ఎస్ కెనాల్ పనులను తిరిగి ప్రారంభించేందుకు అంచనాలు రూపొందించారని అన్నారు.త్వరలో ఈ పనులకు కూడా శంకుస్థాపన నిర్వహిస్తామని ఆనం తెలిపారు. అనంతరం రాపూరు బిట్ 3,సంక్రాంతి పల్లి గ్రామ సచివాలయాలను పరిశీలించారు.ఈయన వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చిగురుపాటి ప్రసన్న,రాపూరు సొసైటీ అధ్యక్షులు చెన్ను బాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు నెల్లూరు రవీంద్రారెడ్డి,బత్తిన పట్టాభిరామిరెడ్డి, రాపూరు గ్రామ సర్పంచ్ భూపతి జయమ్మ, ఆర్‌అండ్‌బి ,ఇరిగేషన్, ఇంజనీరింగ్ ఉన్న తాధికారులు పలువురు గ్రామ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట ఎఎన్ఎంలు ధర్నా

**నెల్లూరు ఆగస్టు 25, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రేడ్-2 ఏఎన్ఎంలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గురువారం డీఎంహెచ్ఓ కార్యాలయానికి చేరుకున్న ఏఎన్ఎంలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి చర్యలపై తీవ్రఅసంతృప్తిని వ్యక్తం చేశారు. వెంటనే కౌన్సిలింగ్ నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. దీంతో వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కొంతసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇటీవల ప్రభుత్వం 109 ఏఎన్ఎంలను సచివాలయాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సీనియారిటీ ప్రాతిపదికన ఈ చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ చర్యను ఏఎన్ఎంలు తీవ్రంగా వ్యతిరేకించారు. సచివాలయంలో ఉన్న ఏఎన్ఎంలు క్యాడర్ గ్రేడ్-3 అయితే ఆ స్థానంలో గ్రేడ్-2 క్యాడర్ ఉన్న ఏఎన్ఎంలు ఏలా చేస్తారంటూ అధికారులను నిలదీయటం జరిగింది. ఈ నేపథ్యంలో హైకోర్టు నుంచి ఏఎన్ఎంలు స్టే తీసుకురావటం జరిగింది. ఈ నెల 25వ తారీఖు వరకు స్టే విధిస్తూ కౌన్సిలింగు వాయిదా వేశారు. అయితే వైద్య ఆరోగ్యశాఖ కౌంటర్ దాఖలు చేయకపోగా గురువారం కౌన్సిలింగుకు పిలవటం జరిగింది. ఈ చర్యపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఏఎన్ఎంలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంకి చేరుకుని ఆందోళనకు దిగారు. దీంతో దిగి వచ్చిన అధికారులు ఏఎన్ఎంలతో చర్చలు జరిపారు. ఈనెల 29 వరకు మేము కౌన్సిలింగు నిర్వహిస్తామని తమని సచివాలయాలకు పంపడం జరుగుతుందని ఖరాఖండిగా చెప్పడం జరుగుతుందన్నారు. కోర్టులో కేసుపై స్టే ఉన్నా కూడా అధికారులు కౌన్సిలింగు నిర్వహించడం కోర్టు ధిక్కారమేనని వారు అన్నారు. ఇతర జిల్లాల్లో మాత్రం ఈనెల 28న కౌన్సిలింగు నిర్వహించాలని ప్రకటిస్తె ఇందుకు వ్యతిరేకంగా అధికారులు నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమని విమర్శించారు. దీనిపై కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఏది ఏమైనా హైకోర్టు స్టేకు ముందే కౌన్సిలింగు నిర్వహిస్తె తాము విధుల నుంచి బాయ్‌కాట్ చేస్తామని ఏఎన్ఎంలు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీవో జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయవర్మ, యునైటెడ్ మెడికల్ హెల్త్ యూనియన్ గౌరవాధ్యక్షుడు సతీష్‌కుమార్, భారీ సంఖ్యలో ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీపోలేరమ్మ తల్లి తిరుణాళ్లు

**కలిగిరి, ఆగష్టు25, ప్రభాతవార్త;** అమ్మలకే అమ్మ పోలంపాఉ శ్రీపోలేరమ్మ తిరుణాళ్లు గురువారంతో ముగిశాయి. కొండా 9 గ్రామాలను తన చల్లనితో ఏలేతల్లి చల్లని దీవెనలతో ఆ గ్రామాలు పచ్చగా కళకళలాడుతున్నాయి. అలాంటి గ్రామాల ప్రజలు ఆనందాలతో 5రోజులపాటు అమ్మవారి తిరుణాళ్లు ఆనందంగా జరుపుకున్నారుచుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేలాదిగా అమ్మవారిని దర్శించుకొని కావలసిన కోరికలన్నీ కోరుకున్నారు. కోర్కెలు తీరిన వారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మొత్తంగా 5రోజులపాటు ఆగ్రామాలు ఆనందాలకు అవదులు లేవు. చివరి రోజైన గురువారం అమ్మవారికి పాల పొంగళ్లు, నైదేవ్యాలు, మొక్కుబడులు, బండ్లు తిరుగుట, ఎడ్లపందాలు. చూసిన వారు పుణ్యపురుషులు అనంతరం అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఎడ్లపందాలు యువతను ఉర్రూతలూగించాయి. వాతావరణంకూడా చల్లబడడంతో బక్తులు అమ్మవారి సన్నిదిలోనే ఎక్కువసేపుడగాపారు.5రోజులపాటు కొండా9గ్రామాలప్రజలు పోలేరమ్మ తిరుణాళ్లను తిలకించగా గురువారంతో తిరుణాళ్లు ముగిశాయి.

## ముమ్మరంగా పిఎంఎవై పక్కాగృహాలకు శంకుస్థాపన

**సంగం ఆగస్టు 25 ప్రభాతవార్త:** సంగం మండలం మక్తాపురం గ్రామంలో పిఎంఎవై పక్కాగృహాలకు హౌసింగ్ ఏఇ ఖరిముల్లా, సెక్రటరీ అరుణ వైసిపి నాయకులు అట్టహాసంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఇ ఖరిముల్లా మాట్లాడుతు ప్రభుత్వం ఒక్కొక్క ఇంటికి లక్షా 80 వేల రూపాయాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. లబ్దిదారులు త్వరితగతని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ వాలింటర్లు పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని మహిళ మృతి

**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కావలి పట్టణ రైల్వే స్టేషన్‌లో దక్షిణం వైపు గుర్తు తెలియని 35 సంవత్సరాల వయసు కల్గిన మహిళ రైలు కింద పడి మృతి చెందిందని కావలి రైల్వే మహిళా ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. మచిలీపట్నం-తిరుపి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద ఈ మహిళ ట్రాక్ దాటుతూ పడి చనిపోయిందని ఆమె తెలిపారు. మృతురాలు రోజ్ కలర్ చీర, పసుపు రంగు జాకెట్, ఫుల్‌హ్యాండ్ వైట్ షర్ట్ ధరించి వుందని తెలిపారు. పోస్టుమార్టమ్ నిమిత్తం మహిళ మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

## జలదంకి వైద్యశాల భార్యాభర్తలైన డాక్టర్లపై చర్యలు చేపట్టాలి

**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** జలదంకి పిహెచ్‌సి భార్యాభర్తలైన డాక్టర్లపై వెంటనే చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎలికా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. అమరావతిలో వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర, మెడికల్ కమిషనర్ నివాస్‌లను ఎలికా చంద్రశేఖర్, దళిత సంఘం నాయకులు రావులకొల్లు శివకుమార్, ఒంగోలు నరేష్‌లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడారు. జలదంకి మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న భార్యాభర్తలు డాక్టర్ లక్ష్మి, డాక్టర్ శ్రీనివాసులు రోగుల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. భార్యాభర్తలిద్దరు డాక్టర్లు కావడంతో రోగులతో పాటు ఆసుపత్రి సిబ్బందిని దుర్భాషలాడుతున్నారని ఆరోపించారు. ఈ వైద్యుల వేధింపులు తట్టుకోలేక సిబ్బంది, రోగులు దళిత ప్రజా సంఘాల్ని ఆశ్రయించారన్నారు. దీంతో తాము విచారణ చేపట్టి వాస్తవాల్ని డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పెంచలయ్య దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆయన సమక్షంలోనే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకట రమణ తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దుర్భాషలకు దిగారన్నారు. దీంతో డియంఅండ్‌హెచ్‌వో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. వీరందరిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని వైద్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిని డిమాండ్ చేసినట్లు ఎలికా చంద్రశేఖర్ తెలిపారు.

## సరైన పత్రాలు లేని వాహనాలు నడిపితే చర్యలు

**చేజర్ల,ఆగస్ట్25,ప్రభాతవార్త:** సరైన పత్రాల లేని వాహనాలను నడిపితే వాహన చోదకులు , యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నెల్లూరు స్క్వాడ్ ఎంవిఐ సి.హెచ్.రాంబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని చిత్తలూరు వద్ద వాహనాలను ఆపి తనిఖీ చేశారు. సక్రమమైన రికార్డులు చూపని వాహనాలకు జరిమానా విధించారు. ట్రాక్టర్లు ,ఆటో, జెసిబి ల యజమానులు సకాలంలో టాక్స్ చెల్లించాలని , అలా చెల్లించని వారిపై అపరాధరుసుం వేయడం జరుగుతుందన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వాహనంలో ఉంచుకొని తనిఖీ సందర్భంలో అధికారికి చూపాలన్నారు.

## నాడు-నేడును త్వరితగతిన పూర్తి చేయండి

**చేజర్ల,ఆగస్ట్25,ప్రభాతవార్త:** మండలంలో అమలవుతున్న నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చేజర్ల మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ పేర్కొన్నారు. గురువారం చేజర్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో నాడు-నేడు పథకంలో ఎంపికైన పాఠశాలల్లో వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. సిమెంట్ గడ్డ కట్టే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలం మొదలైతే పనులు మందకొడిగా సాగుతాయన్నారు. ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రుల కమిటీలతో త్వరితగతిన పనులు జరిపించాలన్నారు. ఇంజనీరింగ్ , వెల్ఫేర్ అసిస్టెంట్‌లు తమ సహకారాన్ని అందించి పనుల వేగవంతానికి కృషి చేయాలన్నారు. ఇసుక, కమ్మి లాంటి ఎలాంటి మెటీరియల్ అవసరమైనా నిధుల నుంచి కొనుగోలు చేసుకోవాలన్నారు. నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎఇ జయరామిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో నాడు-నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుడిగుంట శేషగిరిరావ్, జి.వి.రమేష్‌బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## నేడు కలిగిరిలో టియన్ ఎస్ ఎఫ్ సమావేశం

**కలిగిరి, ఆగష్టు25, ప్రభాతవార్త;** నేడు కలిగిరిలో తెలుగుదేశంపార్టీ విద్యార్థి విభాగం సమావేశం జరుగుతుందని తెలుగుదేశంపార్టీ విద్యార్థి విభాగం పార్లమెంటు టియన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు షేక్ అమ్రుల్లా ఓ ప్రకటనలో తెలిపారు. కలిగిరిలోనితెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటటలకు జరిగే ఈసమావేశంలో ఉదయగిరి నియోజకవర్గంలో విధ్యార్థుల సమస్యలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పనులు పూర్తయిన తర్వాతే బ్యారేజ్ ప్రారంభించాలంటూ ధర్నా

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** పనులు పూర్తయిన తర్వాతే నెల్లూరు బ్యారేజ్ ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నమామిగంగే రాష్ట్ర ప్రముఖ్-బిజెపి నేత మిడతల రమేష్ గురువారం నెల్లూరులోని తెలుగుగంగ ప్రాజెక్ట్ సూపరెండెంట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు పెన్నాబ్యారేజ్ నిర్మాణం అసంపూర్ణమని..ముఖ్యమంత్రి చేతులమీదుగా దాన్ని హడావుడిగా ప్రారంభించాల నుకోవడం విచారకరమన్నారు. పెన్నాబ్యారేజ్‌కి కుడివైపున నీటినిల్వ కోసం రూ. 19 కోట్లతో మట్టికట్టను నిర్మించడం జరిగిందన్న ఆయన ఎడమవైపు ఎటువంటి బండ్ నిర్మించకుండా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయడమేమిటన్నారు. పెన్నాబ్యారేజ్ నీటినిల్వ ప్రాంతంలో నెల్లూరు నగరానికి తాగునీరు అందించే 14 బోరు బావులు వున్నాయన్న మిడతల రమేష్ ఎడమవైపు కాంక్రీట్‌వాల్‌గానీ, మట్టికట్టగానీ నిర్మించనందున కొన్ని వందల గృహాల డ్రైనేజీ నీరు బ్యారేజ్‌లో చేరే పరిస్థితి వుందని దీనివల్ల నగరానికి సరఫరా తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం వుందన్నారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్న మిడతల రమేష్ బ్యారేజ్‌కు కుడివైపున నిర్మించిన విధంగా ఎడమవైపున కూడా బండ్ నిర్మాణంగానీ..కాంక్రీట్‌వాల్‌గానీ నిర్మించిన తర్వాతే నెల్లూరు బ్యారేజ్ ప్రారంభించాలన్నారు. అలా కాకుండా రాజకీయ ప్రాబల్యం చాటుకొనేందుకు హడావుడిగా బ్యారేజ్ ప్రారంభోత్సవం చేయడత తగదన్నారు. ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయన తెలుగుగంగ ప్రాజెక్ట్ డిప్యూటీ సూపరెండెంట్ ఇంజనీర్ ఏడుకొండలుకు అందజేశారు.

# సొసైటీలపై గిరిజనులకు పూర్తి హక్కు కల్పించాలి

**సైదాపురం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతంలో చెరువులపై సొసైటీలను ఏర్పాటు చేసి వాటిపై గిరిజనులకు పూర్తిగా హక్కు కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ డి.పి.పోలయ్య ఆధ్వర్యంలో రాపూరు క్రాస్‌రోడ్డు నుంచి బస్టాండు సెంటర్ వరకు గురువారం గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన గిరిజనుల సదస్సులో చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రభుత్వ చెరువులు, గుంటల్లో చేపలు పట్టుకునే సాంప్రదాయ హక్కును ప్రభుత్వం గుర్తించి గిరిజనులకు ఆ హక్కును చట్టబద్ధం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో

చెరువులపై సొసైటీలను ఏర్పాటు చేసి పూర్తి హక్కును గిరిజనులకు కల్పించాలని, లేని పక్షంలో గిరిజనులంతా గ్రామాల వారీగా పోరాటాలు సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనులకు కొద్దో గొప్పో ఉపయోగపడే 2006 అటవీ హక్కుల చట్టాన్ని మోదీ ప్రభుత్వం సవరించి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడేలా చేసిందని, అదేవిధంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఐటిడిఎ సంక్షేమ పథకాలు పక్కన పెట్టడంతో గిరిజన బతుకులు మరింత కష్టంలోకి వెళ్లాయని ఆయన తెలిపారు. సైదాపురం మండలంలోని ఊటుకూరు గ్రామంలో గిరిజనులపై దాడి చేసిన అగ్ర కుల పెత్తందారులపై ఎస్సీ ఎస్టీ కేసు కట్టి నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు అరెస్టు చేయలేదని, ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలోని గిరిజనులు ఐక్యమై పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సదస్సులో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కె.నాంచారులు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఆర్.మోహన్, సిపిఐ నో డెమొక్రసీ జిల్లా కార్యదర్శి సి.ఎస్.సాగర్, గిరిజన సంఘం నాయకుడు గడ్డం వెంకటేశ్వర్లు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎం.సునీల్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు కె.రమేష్, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బక్కయ్య, సుబ్బయ్య, గిరిజనులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రౌడీల రాజ్యం, గూండాల రాజ్యం రాజ్యమేలుతుంది బొల్లినేని

**కలిగిరి, ఆగష్టు25, ప్రభాతవార్త;** ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి బదులు రౌడాల రాజ్యం,గూండాల రాజ్యం రాజ్యమేలుతుందని ఉదయగిరి టిడిపి ఇన్చార్జి బొల్లినేని వెంకటరామారావు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవానికి పట్టెడన్న పెట్టే క్రమంలో కుప్పంలో చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటెన్ ప్రారంబించడాన్ని తట్టుకోలేని జగన్‌రెడ్డి తన రాక్షస గుంపుతో అక్కడి పెక్సీలు చించి టిడిపి నేతలపై దాడిచేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖడిస్తుందన్నారు.రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందని అనేందుకు కుప్పం సం

ఘటనే నిదర్శనమన్నారు.ప్రతిపక్షనేతపైన దాడికి యత్నించడం జగన్‌రెడ్డి విద్వంసాలకునిద ర్శనమన్నారు.వైసిపిఅదిషాంటనం ధైరక్షన్‌లోనే కుట్ర పూరితంగా చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటున్నారని విమర్శించారు.పేదవానికి పట్టెడన్న పెట్టడం తాప్పా అని బొల్లినేని చూటిగా ప్రశ్నించారు.పోలీసులుసైతం ఏకపక్షంగా వ్యవహరిస్తూ టిడిపి ఏర్పాటు చేసుకున్న ప్లెక్సీలు తొలగిస్తుంటే మిన్నకుండి పోయాం న్నారు.ప్లెక్సీలు చించివేసిన వైసిపి నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు.బాద్యులై వెంటనే చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని బొల్లినేని తెలిపారు.

# అన్నగారిపాళెంలో ఎక్సైజ్ అధికారులు దాడులు

**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం గ్రామంలో కావలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్స్‌పెక్టర్ (సెబ్) కె.శ్రీనివాసరావు సిబ్బందితో గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.

ఈ దాడులలో కిరాణా వ్యాపారం చేస్తున్న గాదంశెట్టి శ్రీనివాసులు అక్రమంగా వుంచిన 14 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అతనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని తెలిపారు. బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో అన్నగారిపాళెంలో దాడులు నిర్వహించామన్నారు. అదే గ్రామానికి చెందిన ఎందేటి వెంకటేశ్వర్లపై బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని సెబ్ సిఐ శ్రీనివాసరావు హెచ్చరికలు చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు

**వెంకటాచలం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై మద్యం సేవించి అతి వేగంగా వాహనాలు నడిపితే వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని మోటారు వెహికల్ తనిఖీ అధికారి బాలమురళీకృష్ణ సూచించారు. గురువారం వెంకటాచలం మండలంలోని టోల్‌ప్లాజా సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం తాగి స్కూల్ వ్యాన్ నడుపుతున్న డ్రైవర్‌పై అపరాధ రుసుము విధించారు.

మద్యం సేవించి ఆటో నడుపుతున్న డ్రైవర్‌ను గమనించి ఆటోపై కేసు నమోదు చేశారు. పలు రకాల వాహనాలు త్రైమాసిక పన్ను చెల్లించని కారణంగా రూ.1.6 లక్షలు అపరాధ రుసుము విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్ల మీదే కాకుండా యాజమాన్యం కూడా బాధ్యులను చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మోటారు వెహికల్ అధికారి కొర్రిపాటి మురళీమోహన్ పర్మినెంట్, త్రైమాసిక పన్ను చెల్లించని 6 గూడ్సు వాహనాలపై లక్ష రూపాయల అపరాధ రుసుము విధించారు.

# ఇస్కాఫ్ రాష్ట్ర మహాసభలకు మంత్రి కాకాణికి ఆహ్వానం

నెల్లూరు టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త : భారత సాంస్కృతిక స్నేహ సంఘం (ఇస్కాఫ్) ఏపీ 19వ మహాసభలు సెప్టెంబరు 18వ తేది నెల్లూరు నగరంలో జరగనున్నాయని ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ఇస్కాఫ్ రాష్ట్ర మహాసభల నిర్వహణ కమిటీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆహ్వానించారు. గురువారం నెల్లూరు నగరంలోని మంత్రి నివాసంలో ఇస్కాఫ్ నేతలు కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి మహాసభలకు హాజరై విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సభలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి ప్రతినిధులు వివిధ రాష్ట్రాల జాతీయ ఇస్కాఫ్ నాయకులు, సామాజిక వేత్తలు, మేధావులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవుతారన్నారు. ఈ సభలు విజయవంతానికి తమవంతు సహకారం అందించాలని ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానసంఘం మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసేవారిలో కమిటీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి వి.రామచంద్రమూర్తి, సుభద్రాదేవి, అరుణ, గౌస్‌బాషా, యునైత్‌తుల్లా, గోవిందు, శేఖర్ తదితరులు ఉన్నారు.

## పిడుగుపాటుకు యువకుడు మృతి

**వెంకటాచలం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిక్కవరప్పాడు గ్రామంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గురై యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పచ్చబట్ల నారాయణ కుమారుడు పవన్ గేదెలు మేపుతుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పూరిల్లు దగ్ధం.పండు ముసలికి గాయాలు

**అల్లూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని సింగపేట మజరా చెలికసంఘం నందు గురువారం పూరిల్లు దగ్ధమై పండు ముసలికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు ఏకుల చెంచమ్మ, ఆమె భర్తతో కలిసి పూరింటిలో వున్నారు. చీకటిగా వున్న పూరింటిలో దీపం పెట్టుకున్నారు. మధ్యాహ్నం కళ్లు కనపడక దీపం బుడ్డి కాలుకు తగలడంతో పూరింటికి నిప్పు అంటుకుంది. ఈ ప్రమాదంలో చెంచమ్మకు కాలిన గాయాలైనాయి. భర్త సురక్షితంగా బయట పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు తహశీల్దార్ శ్రీరామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని బాధితుల్ని పరామర్శించారు. చెంచమ్మకు మెరుగైన వైద్యం కోసం 108లో నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దగ్ధమైన పూరింటిని విఆర్వో కృష్ణవేణి కూడా పరిశీలించారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన డివిజనల్ అభివృద్ధి అధికారి

**ఉలవపాడు రూరల్, ఆగష్టు 25, ప్రభాతవార్త :** మండల ప్రజాపరిషత్ ఉలవపాడు కార్యాలయంను, ఉలవపాడు-2 సచివాలయాలను డివిజనల్ అభివృద్ధి అధికారి, కందుకూరు వారు సందర్శించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అభివృద్ధి కార్యక్రమాలు, బిల్డింగ్‌లకు సంబంధించి వర్క్ ఎస్టిమేషన్‌లు గురించి ఉలవపాడు మండల కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. సదరుసమావేశంనకు కందుకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఏఈఈ(పీఆర్)లు పాల్గొన్నారు.

## చాగొల్లు గ్రామంలో తోటబడి కార్యక్రమం

**ఉలవపాడు, రూరల్, ఆగష్టు 25, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామంలో తోటబడి మామిడి, ఇతర ఉద్యాన పంటల పెంపకం గురించి వివరించారు. నీటి పీహెచ్, ఈసీ విలువ ఎంత మేరకు ఉండాలి, ఎంత మోతాదులో ఉంటే ఉద్యాన పంటలకు నీటి పారుదల చేయవచ్చు, గాడత ఎక్కువ ఉంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సవివరంగా వివరించారు. తదుపరి నారాయణ అను రైతు తోటలో పరిశీలించి ఈ నెలలో ఆ తోటలో ఎటువంటి సస్యరక్షణ చర్యలు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యాన అధికారిణి బి.జ్యోతి నిర్వహించగా, గ్రామ సర్పంచ్ లత, ఏఏబీ సభ్యులు చంద్రశేఖర్, సుబ్బారావు, రైతులు హాజరయ్యారు. కందుకూరు ఏడీహెచ్ దీపిక అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి

**కోవూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** గ్రామ సచివాయాలకు ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలంలోని గంగవరం, కోవూరు గ్రామ సచివాలయం-3 లను ఈవోపీఆర్డీ కల్పనతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా ప్రభుత్వం ఈ వ్యవస్థ ఎందుకు ఏర్పాటు చేసిందో అవగాహన చేసుకుని దానికి అనుగుణంగా ఉద్యోగస్తులు ముందుకు సాగాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపే వారిపై తగు చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరుణ, సచివాలయ కార్యదర్శి రమేష్, ఉద్యోగులు ఉన్నారు.

## మాల మహానాడు మండల అధ్యక్షుడుగా జగన్

**కోవూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** కోవూరు మండల మాల మహానాడు కమిటీ అధ్యక్షుడుగా కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన జగన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ స్వర్ణ వెంకయ్యఆదేశాల మేరకు కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. తనను ఏకగ్రీవంగా ఎంపిక చేసిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. వెంకయ్య, జి. సాల్మన్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో మండలంలో పూర్తిస్థాయి కమిటీని గ్రామాల్లో కమిటీలు వేసి మాల మహానాడును కోవూరు మండలంలో బలోపేతం చేసేలా దృష్టి పెడతానన్నారు.

## సెప్టెంబర్ 5వ తేది లోగా ఈ క్రాప్ నూరుశాతం కావాలి

**కోవూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు ఈ నెలాఖరు లోగా పూర్తిచేసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ సూచించారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో జరుగుతున్న ఈ క్రాప్ కార్యక్రమాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు దారులు గానీ, సాగుదారులు గానీ ఈ పంట నమోదును తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. దీని వలన ప్రభుత్వం ద్వారా అందే పథకాలు వారి వారి ఖాతాలో జమ అవుతాయన్నారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రంలోని గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పంట నమోదులో జాయింట్ అజిమాయిషీ చేయాలని ఆదేశించారు. పచ్చిరొట్ట విత్తనాలు ఇంకా తీసుకోని రైతులు తప్పక ఆయా రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి తిరుమలరావు, వీఏఏ వంశీ కృష్ణారెడ్డి, సుభాషిణి, రైతులు ఉన్నారు.

## ఆదాని కృష్ణపట్నంపోర్టులో బద్రతా,పర్యావరణానికి పెద్దపీట

**ముత్తుకూరు,ఆగస్టు25,ప్రభాతవార్తః** అదాని కృష్ణపట్నంపోర్టులో ఉద్యోగ భద్రత,పర్యావరణంపై పెద్దపీట వేస్తున్నట్లు ఆడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ అన్నారు.గురువారం ఆదాని కృష్ణపట్నం పోర్టులో పనిచేస్తున్న ఉద్యోగులకు,కార్మికులకు అవగాహనా సదస్సును ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులు,కార్మికులు తగిన భద్రతా చర్యలు జాగ్రత్తలు పాటిస్తూ పనిచేయాలని తెలిపారు.వాహనాలలో ప్రయాణించే వారు హెల్మెట్,సీటుబెల్టు తప్పని సరిగా పెట్టుకోవాలన్నారు.అనంతరం వారికి క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో హెచ్.ఆర్.డి.జి.ఎం.సిహెచ్ శ్రీనివాసులు, ఎ.జి.ఎం ఎ.వి.రమణారావు,స్కిల్ డవలప్‌మెంట్ మేనేజర్ మస్తాన్, శ్రీకాంత్, అపర్ణ, పి.శ్రీనివాసులు, రాజేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్.సి.పి పిచ్చి పరాకాష్టకు చేరింది...యారవ

**కొండాపురం,ఆగస్టు25,ప్రభాతవార్తః** రాష్ట్రంలో వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ నాయకుల కార్యకర్తల పిచ్చి పరాకాష్టకు చేరిందని టి.డి.పి జిల్లా అదికారప్రతినిది యారవ కృష్ణయ్య అన్నారు.శుక్రవారం కొండాపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో ఆదర్శవంతమైన కుప్పం నియోజకవర్గాన్ని వై.సి.పి కలుషితం చేసిందన్నారు.శుక్రవారం మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకోసం ప్రారంబించాల్సిన అన్నా క్యాంటీన్ ఆపార్టీ ఏతలు ద్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు.రాళ్ళు రువ్వడం దాడులు చేయడం చూస్తుంటే ప్రస్తుత పరిపాలన ప్రజాస్వామ్యంలోనే వుందా అన్న అనుమానం కలుగుతుందన్నారు.పెద్ద ఎత్తున వై.సి.పి నేతలు,కార్యకర్తలు,వారి అనుచర గూండాలు అక్కడకు వచ్చారంటేఇది ముమ్మాటికి పోలీసుల వైఫల్యమే నన్నారు.ప్రజలు ఆపార్టీకి బుద్దిచెప్పే రోజులు దగ్గర్నే వున్నాయన్నారు.ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన చూస్తుంటే నియంత పాలనలాగా వుందికానీ ప్రజాపాలనగా లేదన్నారు.ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తే అపుడు టి.డి.పికి పట్టం కట్టేందుకు సిద్దంగా వున్నారన్నారు.ఈయన వెంట మాజీ మండలాద్యక్షుడు చెరుకూరు.వెంకటాద్రినాయుడు,జిల్లా రైతు అద్యక్షుడు పోలినేని.రమేష్,మండల తెలుగు యువత అద్యక్షుడు దాసరి.అసోక్,కొండాపురం గ్రామకమిటీ అద్యక్షుడు.చిమ్మిలి.రాంబాబు తదితరులు వున్నారు.

## వంద మంది పేదలకు అన్నదానం

**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కావలి పట్టణ బుడమగుంట గిరిజన ప్రాంతంలో గురువారం వంద మందికి అన్నదానం చేశారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో స్వర్గీయ హజరత్‌రెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు పేద గిరిజనులకు అన్నదానం చేశారు.దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బుచ్చి కమీషనర్‌ని సన్మానించిన బిజెపి నేతలు

**బుచ్చి ఆగష్టు 25 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎల్ చంద్రశేఖర్‌రెడ్డిని బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈకార్యక్రమంలో బిజెపి మండలాద్యక్షులు గండిరఘురామయ్య, కిసాన్‌మోర్చ జిల్లా నాయకులు వన్నెపంట బాలరాఘవరెడ్డి,బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి గంజం పెంచల ప్రసాద్,మైనార్టీ మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ ఖాదర్‌భాషా, ఓబిసి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహిమలూరు సతీష్‌కుమార్, మండల ప్రధానకార్యదర్శులు వై రోశిరెడ్డి,పెజ్జాయి కృష్ణారెడ్డి, యువమోర్చ మండలాద్యక్షులు నిడిగల్లు శ్రీదర్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**అనంతసాగరం,ఆగస్ట్25,ప్రభాతవార్త:** అనంతసాగరం చెరువులో గురువారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికుల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన చెరువువద్దకు వచ్చిన ఎస్ఐ సంతోష్‌రెడ్డి మృతదేహాన్ని బయటకు తీశారు. చనిపోయిన వ్యక్తి వయసు 35సంవత్సరాలకు పైగా ఉండవచ్చని ఆయన తెలిపారు. మతిస్థిమితం లేకుండా చుట్టుప్రక్కల గ్రామాల్లో సంచరిస్తున్నట్లు సమాచారం. పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎఎస్ఐ మస్తాన్‌బాషా తదితరులు ఉన్నారు.

## పేదలను ఆదుకుంటున్న ఎం.ఎల్.ఎ

**జలదంకి,ఆగస్టు25,ప్రభాతవార్తః** పేదలు, దగాపడ్డవారిని అన్ని వాదాలా అదుకుంటున్న ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి.చంద్రశేఖరరెడ్డి మానవతా వాదని మండల ఉపాద్యక్షురాలు మేకల.దనమ్మ,కేశవరం సర్పంచ్ రావి.ప్రసాద్‌లు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో కొనియాడారు.కేశవరం పంచాయతీ పరిదిలోని తిమ్మసముద్రం గ్రామానికి చెందిన మేకల మదన్‌కిషోర్ కుటుంబానికి సి.ఎం సహాయ నిధినుంచి 1,50వేల మంజూరయ్యాయి.చెక్కును ఎం.ఎల్.ఎ చంద్రశేఖరరెడ్డి చేతుల మీదుగా ఉదయగిరి క్యాంప్ కార్యాలయంలో వారిరువురు అందుకున్నారు.ఈసందర్భంగా వారు మేకపాటి చేసిన సాయం ఆకుటుంబానికి ఎంతో ఊరటనిచ్చినట్లైందని అన్నారు.సహకరించిన ఎం.ఎల్.ఎ,నియోజకవర్గ పార్టీ ప్రచారకార్యదర్శి శాంతకుమారికి కృతగ్నతలు తెలియజేశారు.వారి వెంట మాజీ సర్పంచ్ లేటి.సుధీర్ వున్నారు.

## వినాయక చవితి వుత్సవాలకు అనుమతులుతప్పనిసరి

**వరికుంటపాడు,ఆగస్టు25,ప్రభాతవార్తః**ఈనెల 31వతేదీనుండి జరుగనున్న వినాయక చవితి వుత్సవాలకు తప్పని సరిగా అనుమతులు పొందాలని వరికుంటపాడు ఎస్.ఐ బాలమహేంద్ర నాయక్ తెలిపారు.మండలంలో 24గ్రామ పంచాయతీలలో వినాయక ఉత్సవాలు జరుపనున్న నిర్వాహకులు పందింళ్ళు,మండపాలు ఏర్పాటు చేసుకునే సందర్భంలో పోలీసుల అనుమతితో పాటు ఈయా శాఖల అనుమతులు కూడా పొందాలని తెలిపారు.విగ్రహాల ఏర్పాటుకు ప్రదాన వీధులు,రోడ్లు ,కాలిబాటపై నడిచే ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలన్నారు.ఉత్సవాల సందర్భంగా అసభ్యకరమైన నృత్యాలను ప్రదర్సిస్తే కమిటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సంపద కేంద్రానికి వసతుల కల్పన

**జలదంకి,ఆగస్టు25,ప్రభాతవార్తః** స్తానికంగా ఏర్పాటు చేసివున్న చెత్తనుంచి సంపద కేంద్రానికి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వై.పి.పి మహిళా నేత తిప్పారెడ్డి ఇందిర పేర్కొన్నారు.గురువారం కేంద్ర ఆవరణలో గ్రావెల్‌తో చదును,రోడ్ వసతి తదితర పనులను అమె దగ్గరుండి నర్యవేక్షించారు.తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.పంచాయతీలో అవసరమైన అన్ని వసతుతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అభివృద్ధిలో అదికారులు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్.డబ్లు.ఎస్ ఎ.ఇ సతీష్,పంచా యతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో అన్న క్యాంటిన్‌పై వైసిపి గూండాల దాడులు అమానుషం టిడిపి నేతలు ధ్వజం

**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కుప్పంలో నారా చంద్రబాబునాయుడు ప్రారంభించాల్సిన అన్న క్యాంటిన్‌పై వైసిపి గూండాలు చేసిన దాడులు అమానుషమని తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో ఖండించారు. కావలి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో గురువారం టిడిపి నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు,రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, రాష్ట్ర యువత కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్‌కుమార్, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఏగూరి చంద్రశేఖర్, జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్‌లు మాట్లాడారు. పేదోళ్ళకు పట్టెడన్నం పెట్టేందుకు ఈ వైసిపి ప్రభుత్వానికి ఇష్టం లేకపోవడంతోనే చంద్రన్న ప్రారంభిస్తున్న అన్న క్యాంటిన్‌ను ధ్వంసం చేశారని దుయ్యబట్టారు. ప్రతి పేదవాడు కడుపు నిండా అన్నం తినాలన్న సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అన్న క్యాంటిన్‌లు స్థాపించడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటిన్లను తీసివేసి పేదోళ్ళను ఆకలి మంటకు గురి చేసిందన్నారు. అమ్మా పెట్టదు...అడుక్కు తిననీయదు అన్న నానుడిలా జగన్‌రెడ్డి అన్నం పెట్టడు, చంద్రన్న పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటిన్లను నడపనీయడని వారు దుయ్యబట్టారు. పేదోళ్ళ నోటికాడ అన్నం లాక్కునే మూర్ఖపు ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటిన్లపై వైసిపి మూకలు దాడులు చేస్తూనే వున్నాయన్నారు. ఈ రోజు కుప్పంలో చంద్రబాబు ప్రారంభిస్తున్న అన్న క్యాంటిన్‌ను వైసిపి గూండాలు పోలీసుల సాక్షిగా ధ్వంసం చేశారన్నారు. పోలీసులు వారికి మద్దతు ఇవ్వడం నీచమైన చర్యగా వారు అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌ను మరో సోమాలియా, శ్రీలంక లాగా మార్చాలన్నదే జగన్‌రెడ్డి ధ్యేయమని దుయ్యబట్టారు. కూల్చి వేయడాలు తప్ప మరో విషయం తెలియని ముఖ్యమంత్రి ఈ జగన్‌రెడ్డి అని విమర్శించారు. ఇటువంటి చర్యలు పునరావృతమైతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరికలు చేశారు. కుప్పంలో జరిగిన సంఘటనకు బాధ్యులైన వారందరిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్, కావేటి చినకోటయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అక్కిలిగుంట సూర్యప్రకాష్, పట్టణ టిఎన్‌టియుసి అధ్యక్షుడు శాంతికుమార్, నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బూసి రవియాదవ్, లింగం మాల్యాద్రి, జగన్, కోవూరు వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై కలుగు నష్టాలపై అవగాహన

**సంగం ఆగష్టు 24 ప్రభాతవార్త:** సమగ్రశిశు సంక్షేమశాఖ బుచ్చిరెడ్డిపాళెం ప్రాజక్టు సూపర్‌వైజర్ పద్మావతి ఆద్వర్యంలో సంగం మండలంలోని సంగం,దువ్వూరు, సెక్టార్ పరిధికి సంబంధించి ఎంపిడిఒ కార్యాలయంలో బాల్య వివాహాలపై కలుగు నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతు బాల్య వివాహాల నిర్మూలన గురించి, బాల్యవివాహాల వలన కలుగు నష్టాలు చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 గురించి అవగాహన కల్పించారు. ఇందులో ఐసిపిఎస్ కో ఆర్డినేటర్ బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సంగం అంగన్ వాడీ కార్యకర్తలు ఐసిపిఎస్ స్టాఫ్ శైలజ,పావని పాల్గొన్నారు.

## చినుకు పడితే రోడ్లు జలమయం

**వరికుంటపాడు,ఆగస్టు25,ప్రభాతవార్తః** చిన్న పాటి చినుకుల పడినా ఆరోడ్‌పై నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్తితి ఏర్పడింది.ఇది ఎక్కడోకాదు మండలకేంద్రానికి అతి దగ్గరగా వున్న జడదేవి గ్రామంలో ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్తానికులు తెలుపు తున్నారు. ఇటీవల కాలంలో ఆగ్రామంలో ప్రదాన రహదారిని ఆర్.అండ్.బి అదికారులు నివాస గృహాలకు పై ఎత్తున నిర్మించడంతో తోతట్టు ప్రాంతాలుగా కొన్ని ఇళ్ళు మారాయి.చిన్నపాటి వర్షం కురిసినా బొడ్డు రాయి పరిసర ప్రాంతాలతో పాటు తూర్పు చెన్నం పల్లెకు వెళ్ళే రోడ్డు చెరువును తలపిస్తుంది.పెద్ద వర్షం కురిస్తే రోడుకు దిగువన వున్న ఇళ్ళలోకి నీరు చేరుతుందని స్తానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.అలాగే తూర్పు చెన్నంపల్లెకు వెళ్ళే వాహన దారులు బాటసారులు మోకాళ్ళకు పైగా ఎత్తు నీళ్ళలో వెళ్ళలేక జారిపడుతూ అవస్తలు పడుతున్నారు.కావున అదికారులు కస్పందించి గ్రామంలో సైడు కాలువల నిర్మాణం చేపట్టాలని మరియు తూర్పు చెన్నంపల్లెకు వెళ్ళే రహదారిని చేపట్టి రాబోవు వర్షాకాలంలో తమ ఇళ్ళు మునిగిపోకుండా చర్యలు తీసుకోవలసిందిగా స్తానికులు వేడుకుంటున్నారు.

## ప్రావిడెంట్‌ఫండ్ కార్యాలయం వద్ద ధర్నా

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త:**ఎల్ఐసీ..రైల్వే...ఆర్టీసీ తదితరాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన తమకు న్యాయమైన పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్లు కేంద్ర రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ - అల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో గురువారం రామ్మూర్తినగర్‌లోని ప్రావిడెంట్‌ఫండ్ కార్యాల యం వద్ద ధర్నా నిర్వహి ంచారు. పెన్షన్ మొత్తానికి సంబంధించి కోర్టులో కేసు కూడా గెలిచిన తమకు ప్రస్తుతం రూ. 3 వేల రూపాయలు ఏడాది తర్వాత రూ. 9 వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు నినాదాలు చేసిన పెన్షనర్లు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రావిడెంట్‌ఫండ్ జిల్లా అధికారి రూప్‌కుమార్‌కు అందజేశారు.

## ఎమ్మెల్యేచే సూపర్ మార్కెట్ ప్రారంభం

**బిట్రగుంట, ఆగస్టు 25 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేట సెంటర్ నందు గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూపర్‌మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు సరసరమైన ధరలకు అన్ని వస్తువులు అందుబాటులోకి తెచ్చినందుకు నిర్వాహకుడు రఫీని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, మద్దిబోయిన పద్మ, కోఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, పార్టీ నేతలు మేకల శ్రీనివాసులు, గండూరు శ్రీనివాసులు, టి.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ముందర పొట్టెమ్మ తల్లి తిరునాళ్ళు

**కావలి రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం గ్రామ సమీపంలో వెలసయున్న శ్రీశ్రీశ్రీ ముందర పొట్టెమ్మ తల్లి, దేవతా సహిత శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవ తిరునాళ్ళు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తిరునాళ్ళ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో దేదీప్యంగా అలంకరించారు. బాణాసంచా శబ్దాలు, మేళతాళాలతో తిరునాళ్ళు ప్రారంభమైనాయి. అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పొంగళ్లు పెట్టుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పుట్టినిల్లు అయిన కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం నుండి గ్రామస్తులు వచ్చి ముందుగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, నవగ్రహారాధన, మండప పూజలు నిర్వహించారు. ఇక్కడి వెలసి యున్న అమ్మవార్లు ఎంతో శక్తివంతమైన వారని వారి వద్ద కోర్కెలు విన్నవించుకుంటే తీరుతాయన్న భక్తుల నమ్మకం. ఈ నమ్మకంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకొని తరించారు. అనంతరం తాళ్ళపాళెం గ్రామస్తులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తుమ్మలపెంట, అన్నగారిపాళెం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు గణపతి పూజలో పాల్గొన్నారు. రాత్రి 7 గంటలకు పువ్వులదొరువు వారిచే కోలాటం నిర్వహించారు. రాత్రి 9 గంటలకు శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి నాట్యమండలి వారిచే రామాంజనేయ యుద్ధం, వార్‌సీను, సత్యహరిశ్చంద్ర అడవి సీను నుండి కాటిసీను వరకు నాటకలు ప్రదర్శించారు.

## అన్న క్యాంటిన్‌పై దాడి అత్యంత దారుణం

**కావలి, ఆగస్టు 25 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పంలో ప్రారంభించాల్సిన అన్న క్యాంటిన్‌పై వైసిపి గూండాలు దాడి చేసి ధ్వంసం చేయడం అత్యంత దారుణమని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి తెలిపారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. పేదోడి నోటి కాడ ముద్ద లాక్కున్న సియం జగన్‌రెడ్డికి శాపం తగులుతుందని హెచ్చరికలు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వున్న అన్న క్యాంటిన్లు అన్ని మూతవేసి పేదోళ్ళ ఆకలికి గండి కొటారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభిస్తున్న అన్న క్యాంటిన్లను చూసి ఓర్వలేక ధ్వంసం చేశారని ఆమె దుయ్యబట్టారు. కూల్చడం, ధ్వంసం చేయడం, దాడులు చేయడం, తప్పుడు కేసులు పెట్టడం తప్ప ఈ ప్రభుత్వానికి అభివృద్ధి చేతకాదని తెలిపారు. పేదలకు పట్టెడన్నంపెట్టి ఆకలి తీర్చలేని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సంసిద్ధంగా వున్నారని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు.

## జే ఎస్ఎస్ యాప్‌పై అవగాహన

**బుచ్చి ఆగష్టు 25 ప్రభాతవార్త** జేఎస్ఎస్ సిటిజన్ యాప్‌పై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఈఒపిఆర్‌డి పెంచలశ్యామ్ సూచించారు. జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పంచేడు గ్రామంలో ఇంటి నుండి చెత్త సేకరిస్తున్న క్లాప్ మిత్రుల పనితీరును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా విఒపిఆర్‌డి మాట్లాడుతు ఇంటింటి నుండి చెత్త సేకరించే క్లాప్ మిత్రుల పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడానికి జేఎస్ఎస్ సిటిజన్ యాప్‌ను రూపొందించడం జరిగిందని అన్నారు. పంచాయితీ కార్యదర్శి పడిగిరెడ్డి శ్రీవిద్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం తప్పనిసరి

**కోవూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పాటు అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా దృష్టి పెట్టాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు , వేగూరు గ్రామ సచివాలయాలను గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయాలకు వచ్చే అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా సకాలంలో వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ రెవెన్యూ అధికారులు నాగేశ్వరరావు, వెంకటాద్రి, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా

**నెల్లూరు టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బివిఎంసీ సభ్యులు పుంగనూరు ప్రసన్నగణపతి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు ఆ ఫలాలు అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. మాల దాసరి, మాల దాసు, మిత్తల అయ్యవార్ల హక్కుల పోరాట సమితి విజయవాడ అసోసియేషన్‌లో తాను గతంలో పనిచేసానని తెలిపారు. ప్రభుత్వం తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ గిరిజన దళిత వర్గాలపై జరిగే అత్యాచారాలు, అఘాయిత్యాలు, కులదూషణ, భూమాల అన్యాక్రాంతం తదితర సంఘటనలపై ప్రత్యేక దృష్టి పెట్టి తగు న్యాయం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఎం.బర్నాబాస్, దళిత నేత పి.ప్రసాద్, దళిత మహిళా నేతలు శశికళ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిపి మండల్ జయంతి వేడుకలు

నెల్లూరు టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం బిపి మండల్ సిఫార్సుల అన్నింటిని అమలు చేయాలని సీమాంధ్ర బిసిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం నెల్లూరులోని సీమాంధ్రా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సిటీ అధ్యక్షులు కుందే జ్ఞానేంద్ర ఆధ్వర్యంలో బిపి మండల్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సీమాంధ్రా బిసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కటచేసి నేతలు పంచి పెట్టారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తర బిహార్‌లోని ఓ భూస్వామి కుటుంబంలో మండల్ జన్మించారని ఆయన విద్యాభ్యాసం అనంతరం జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఉద్యోగం చేశారన్నారు. ప్రజలకు సేవలు అందించాలనే ఉద్యోగానికి రాజీనామా చేసి సోషలిస్టు పార్టీలో చేరారన్నారు. ఎన్నికల్లో మెజార్టీ రానందున కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని బిహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారన్నారు. కొంతకాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తాము చెప్పిందే చేయాలని షరతులు విధించడంతో మండల్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మురార్జీ దేశాయ్ ప్రభుత్వం బిపి మండల్‌ను 2వ వెనుకబడిన తరగతుల బిసి కమిషన్‌గా నియమించగా మండల్ భారతదేశం అంతా పర్యటించి వేలాది సమావేశాలు నిర్వహించి 52 శాతం బిసిలు ఉన్నారని ప్రభుత్వానికి నివేదిక అందించారని చెప్పారన్నారు. 1998 డిసెంబరు 31వ తేదిన పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిందన్నారు. అనంతరం బిపి సింగ్ ప్రభుత్వం కొంతమేరకు మాత్రమే ఈ బిల్లును అమలు చేసిందని చెప్పారు. ప్రస్తుతం భారతీయ జనతాపార్టీ మండల్ కమిషన్‌లోని పూర్తిస్థాయి అంశాలను అన్నింటిని అమలు చేయాలని దేశవ్యాప్తంగా బిసిల కులాల జనాభా గణాంకాలను చేపట్టి బిసిలకు న్యాయం చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.చంద్రయాదవ్, కె.లక్ష్మణ్‌రాజు, వి.సతీష్, సిహెచ్ విజయ్‌కుమార్, కె.జయరామరాజు, ఓ.మాధవరాజు, ఎస్.ప్రభాకర్, ఎస్.శివ, బి.విజయకుమార్, వి.శివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మార్ట్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి

**కోవూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో మహిళా మార్ట్ ఏర్పాటుకు పొదుపు గ్రూపులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐకేపీ ఏపీఎం వెంకటస్వామి తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో పొదుపు సంఘాల అధ్యక్షులు వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపులు స్వయం ఉపాధి పెంపొందించేందుకు గానూ ప్రభుత్వం కల్పించిన ఈ మంచి అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా గ్రూపులు తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండ చెల్లించేలా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాజశేఖర్, ఉన్నారు.

## ఘనంగా రుద్రాభిషేకం

**కోవూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాల్లో బాగంగా గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు , శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సహస్ర నామార్చన, అష్టోత్తర నామ పూజ, పల్లకి సేవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరుకు చెందిన వేణుంబాక రామ చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్తలు దండి సురేష్, కుటుంబ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## ఎన్‌జిఓ సంఘనేతను పరామర్శించిన ఏపిఆర్ఎస్ఏ నేతలు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త** గుండె పోటుకు గురై బైపాస్ సర్జరీ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న జిల్లా ఎన్‌జిఓ సంఘ అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావును ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపిఆర్ఎస్ఏ) జిల్లా సంఘనేతలు గురువారం పరామర్శించారు. ఏపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి, ఆర్గ నైజింగ్ సెక్రటరీ మురళి, అబ్దుల్ తదితరులు నెల్లూరు ఆర్‌టిఓ కార్యాలయం సమీపాన వున్న పెంచలరావు నివాసానికి ఆయన్ని పరామర్శించడంతోపాటు ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రియదర్శినిలో ప్రాంగణ ఎంపికలు

**నెల్లూరురూరల్, ఆగష్టు25 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జయిషా సాఫ్టవేర్ కంపెని ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. బిటెక్ పూర్తయిన విద్యార్థులు 40మంది ఈఎంపికల్లో పాల్గొనగా 12మందికి నియామక పత్రాలు అందజేశారు. ఇంటెన్‌షిప్ నిమిత్తం మరో 20మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో కంపెని సిఇఓ కె.హరి, లీడ్ ఇంజనీర్ షమీర్, కళాశాల చైర్మెన్ పి.వి శ్రీనాధ్‌రెడ్డి, సిఇఓ రాజాయాదవ్, ప్రిన్సిపల్ మారుతిప్రసాదరెడ్డి తదితర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటిపంట బకాయిలు చెల్లించండి...

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 25 ప్రభాతవార్త** జిల్లాలో మొదటిపంట (లేట్ ఖరీఫ్) కు సంబంధించి ధాన్యం తోలిన రైతులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలని కోరుతూ రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి జిల్లా కలెక్ట ర్ కేవీఎన్‌చక్రధర్‌బాబుకు లేఖ వ్రాశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మొదలై మే వరకు కొనసాగిన మొదటిపంటకు సంబంధించి 20 లక్షల మెట్రిక్‌టన్నుల ధా న్యం దిగుబడి రాగా అందులో ప్రభుత్వం 3.5 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్నే రైతుభరోసాకేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరి గిందన్నారు. ఇందులో కూడా విపరీతమైన జాప్యం జరిగిందన్న కోటిరెడ్డి ప్రొక్యూర్‌మెంట్ టార్గెట్‌లు సరిగ్గా నిర్ణయించకపోవ డం.. విడతలవారీగా టార్గెట్‌ను విడుదల చేయడం..తో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. దీన్ని అనుకూలంగా తీసుకొని దళారులు రైతులను దోచుకు న్నారన్న కోటిరెడ్డి ప్రభుత్వానికి ధాన్యం విక్రయించిన రైతులలో ఇంకనూ చాలా మందికి బిల్లులు చెల్లించ లేదన్నారు. ధాన్యం తోలి నెలలవుతున్నా అందుకు సంబంధించిన డబ్బులు రాక పోవడంతో కొందరు రైతు లు ఇబ్బంది పడుతుండగా ప్రొక్యూర్‌మెంట్ ఆలస్యంగా జరిగి ట్రక్‌షీట్ జనరేట్ కాని రైతులు వంద లసంఖ్యలో వున్నారన్నారు. జిల్లాలో లేట్ రబీ వరికోతలు మొదలవుతున్నా లేట్ ఖరీఫ్ సమస్యలు ఇంత వరకు పరిష్కరించకపోవడం దారుణంగా పేర్కొన్న కోటిరెడ్డి ధాన్యం తోలిన రైతులకు చెల్లించాల్సిన డబ్బులు ఈనెల 31లోగా చెల్లించడంతోపాటు ట్రక్‌షీట్ జనరేట్ కాని విషయంలో ఆయా రైతులకు డబ్బులు చెల్లించాలని..ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు అందజేయాలని..బస్తాకు రూ. పది రూపాయల చొప్పున ఇవ్వాల్సిన ఎగుమతి కూలీ డబ్బును కూడా ఇప్పించాలని ఆ లేఖలో కలెక్టర్‌ను కోరారు.

## అభివృద్ధి కోసమే రాజకీయాలు: అనిల్

**నెల్లూరురూరల్, ఆగష్టు25 ప్రభాతవార్త** నగరాభివృద్ధి కోసమే రాజకీయాలు చేస్తున్నానని మాజీమంత్రి, సిటి ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. 48వడివిజన్ వైయస్సార్సీపి ఇన్‌చార్జ్‌గా సిద్దిక్‌ను నియమించిన సందర్భంగా పలువురు నగర వైకాపా మైనారిటి నాయకులు గురువారం నగరంలోని సిటి ఎమ్మెల్యే కార్యాలయం రాజన్నభవన్‌లో అనిల్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ, దాచుకొని దోచుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. నమ్మినవారికోసం ప్రాణాలిస్తానన్నారు. వైకాపా ఆశయాల సాధనే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సైనికునిగా నగర ప్రజల రక్షణ కోసం శక్తివంచన లేకుండా శ్రమిస్తానన్నారు. సిద్దిక్‌ను ప్రస్తుతానికి డివిజన్ ఇన్‌చార్జ్ చేశామని, త్వరలో జిల్లా మైనారిటిసెల్ అధ్యక్షునిగా సేవలు వినియోగించుకుంటామని ప్రకటించారు. ప్రతి కార్యక్రమంలో భాగస్వామిని చేస్తామని హామి ఇచ్చారు. తన తుది శ్వాస వరకూ అనిల్ వెంట ఉంటానని, ఎలాంటి భాధ్యతనైనా నెరవేరుస్తానని సిద్దిక్ విలేకరులకు తెలిపారు.

## వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి

**నెల్లూరు ఆగస్టు 25, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయని, గురువారం కుప్పంలో జరిగిన అన్న క్యాంటీన్‌ను ధ్వంసం చేయడమే అందుకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఒట్టూరు.సంపత్‌రాజు గురువారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. 7 మార్లు ఎమ్మెల్యేగా, 14 ఎళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా 13 ఏళ్ళుగా, జెడ్ కేటగిరి సెక్యూరిటీ ఉన్న చంద్రబాబునాయుడుపై కూడా వైసీపీ గూండాలు దాడికి ప్రయత్నించారంటే ఇంతకంటే దుర్మార్గమైన ఎక్కడా లేదన్నారు. దాడికి వైసీపీ రౌడీలు ప్రయత్నిస్తూంటే పోలీసులు శిలా విగ్రహాల్లా నిలిచి ఉండడం చూస్తూంటే పోలీసులకు ఎంత ప్రోత్సాహాన్ని అందిస్తోందో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. కుప్పం స్థానిక ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పర్యటించే హక్కు చంద్రబాబునాయుడుకి లేదాని ప్రశ్నించాడు. అక్కడి ప్రజల కష్టనష్టాలను తెలుసుకోవడం ఆయన ధర్మమన్నారు. దానిని అడ్డుకోవడం హేయమైన చర్యన్నారు. ప్రజల్లో వైసీపీపై ఉన్న వ్యతిరేకత వలనే, నేడు జగన్ ఇలాంటి దాడులకు నాయకులను ప్రోత్సాహిస్తున్నాడని ఆయన మండిపడ్డారు. అలాగే లోకేష్ కార్యకర్తలను పరామర్శించేందుకు అక్కడ కూడా ఇలాగే అడ్డుకుంటున్నారని విమర్శించాడు. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం శాంతిభద్రతల విషయంలో పూర్తిగా విఫలమైందని వెల్లడించారు. చంద్రబాబునాయుడుపైనే దాడికి ప్రయత్నిస్తున్నారంటే ఇక సామాన్యుడికి రాష్ట్రంలో రక్షణ దొరుకుతుందన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ చేస్తున్న దాడులకు తగిన విధంగా సమాధానం చెప్పేలా పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తామని తెలిపారు. గతంలో చంద్రబాబునాయుడు అనుకుని ఉంటే జగన్ రాష్ట్రంలో పాదయాత్ర చేయగలిగే వాడాని ప్రశ్నించాడు. వైసీపీ చేస్తున్న దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే వైకాపాకి తగిన గుణపాఠం చెప్పనున్నారని ఆయన ఆ ప్రకటనలో హెచ్చరించాడు.

## జోరుగా తెదేపా సభ్యత్వ నమోదు

**వింజమూరు, ఆగస్ట్ 25, ప్రభాతవార్త:** వింజమూరు మండలపరిధిలోని కాటేపల్లి పంచాయతీలోని తమిదపాడులో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగింది. జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం ప్రభుత్వాన్ని గద్దెనెక్కించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నా రన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు సూచనల మేరకు సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ , అభివృద్ధి పథకాలు నేటికీ స్థిర స్థాయిలో నిలిచాయన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయఢంకా మ్రోగించనున్నా రన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కోడూరు నాగిరెడ్డి, మహబూబ్‌బాషా, ఆరికొండ శ్రీనివాసులు, చిలకల వెంకటరెడ్డి, మండాది గంగిరెడ్డి , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాలు బహిరంగ వేలం

**వింజమూరు, ఆగస్ట్ 25, ప్రభాతవార్త:** వింజమూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో దాడుల్లో పట్టుబడిన వివిధరకాల వాహ నాలను ఈనెల 30వ తేదీ మంగళవారం స్థానిక సెబ్ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం వేయనున్నట్లు సెబ్ సిఐ బాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బహిరంగ వేలంపాటలో పాల్గొనదలచినవారు ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఆధార్, పాన్‌కార్డ్ కలిగి ఉండాలన్నారు. వేలంలో పాల్గొన్న సమయాన ఆధార్, పాన్‌కార్డు తప్పనిసరిగా తీసుకురా వాలన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలో 10శాతం ధరావత్తును ముందుగా చెల్లించాలన్నారు. అలాగే వేలంపాటలో పాల్గొని ఎక్కువ ధరకు వాహనాన్ని దక్కించుకున్నవారు వెంటనే పాడిన సొమ్మును చెలానాకట్టి వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. వేలంపాటలో పాల్గొని వాహనం దక్కనివారికి వారి ధరావత్తు సొమ్మును వెంటనే చెల్లిస్తారన్నారు. అనివార్య కారణాల వలన వేలంను వాయిదావేసే పూర్తి అధికారం తమ కు కలవన్నారు. వేలంకు ఉన్న వాహనాలు టివిఎస్ పొనిక్స్ ప్రభుత్వం నిర్ణయించిన ధర 8వేలు, ధరావత్తు సొమ్ము 800రూపాయలు, టివిఎస్ ఎక్సెల్100 15000, 1500రూపాయలు, హీరోహోండా పాషన్ 3000, 300రూపాయలు, హీరోహోండా గ్లామర్ 25వేలు, 2500రూపాయలు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక సెబ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.